# లెంపకాయ డాక్టరు

"లెంపకాయ డాక్టరా? ఆయనేనా!" అన్నాను మా రామంతో, "ఔను- ఆయన లెంపకాయడాక్టరు, ఆ కాయ ఆయనదే. ఆయనకి వున్నంత ప్రాక్టీసు ఈవూళ్లో యింకో డాక్టరుకి లేదు. చేతిచలవగల డాక్టరు. మంచి పేరు సంపాయించుకున్నాడు-" అన్నాడు మా రామం.


"ఆయనపేరేమిటి - వూరేమిటి" అని అడిగాను. వూరు తూర్పుగోదావరి జిల్లాలో రాజోలు తాలూకాలో యేదో కుగ్రామం. ఆయనపేరేమిటో తెలియదు, చాలామందిని అడిగాను-ఆయన పేరేమిటూ? అని, ఎవరూ చెప్పలేకపోతున్నారు. అయినా - ఆయన పేరెవరికి కావాలి చెప్పు, చాదస్తం కాకపోతే. ఆయనపేరు చెప్పేకన్న-లెంపకాయ డాక్టరుఅంటే-యిట్టే తెలుస్తుంది అందరికీ, రిక్షావాలాలకూ ఆయన పేరు సులభంగా తెలుసు. జట్కా-టాక్సీ ఏదయినా వాళ్ళకి లెంపకాయల డాక్టరంటేసరి - నేరుగా తీసుకుపోతారు. మందులషాపుకిపోయి - ఈ చీటీ లెంపకాయ డాక్టరుగారు యిచ్చారంటే ఎంతో గౌరవించి నమ్మకంగా కావలసింది యిస్తారు. ఆయనపేరు అంతగా వ్యాపించింది. చాలామంచివాడు. అంచేత ఏ రోగం వచ్చినా పేదలూ సాదలూ అందరూ ఆయన దగ్గరకే పోతారు. అని చెప్పడం ఆరంభించాడు మా రామం.

"ఔనులే- పేరు పెట్టుకోవడం కుర్రకోసం అని అంటారు పెద్దలు, ఏ పేరు బావుంటే ఆ పేరు పెట్టుకుంటారు. కొంతమంది బారసాలనాడు తలిదండ్రులు పెట్టిన పేరును యిట్టే గజిట్ నోటిఫికేషనుతో మార్చుకుంటారు. నాక్లాసుమేటు కాదంబరి లక్ష్మీనరసింహం - చూస్తూండగా కె. యల్. యన్. షామ్ అని మార్చుకున్నాడు, ఇంకో ఆవిడి లక్ష్మీనరసింహం - అమాంతంగా ఎ. యల్. యన్. సింహా అని పెట్టుకున్నాడు. మరో మిత్రుడు పేరును యింటిపేరును తలక్రిందులు చేసుకున్నాడు-వాడిపేరు తోలేటి వెంకటేశ్వరరావు. ఏంచేశాడో తెలుసా వి. ఆర్. తోలేటి అన్నాడు. మరికొందరు పేరును పూర్తిగా మార్చేస్తారు. నా స్నేహితుడు వడ్డాది వీరభద్రం ఎంతో పెద్ద ఉద్యోగంలో వున్నాడని వాళ్ళనాన్న చెప్పాడు. ఒక ఉత్తరం వ్రాదామని యడ్రసు అడిగాను వారిని. ఒక చీటీమీద వ్రాసి యిచ్చాడు పాపం వెంటనే. ఈ యడ్రసు నాకెందుకండీ-మావాడువీరభద్రం, నాప్రాణస్నేహితుడు. కాలేజీలో యిద్దరం చదువుకున్నాం - రాజమండ్రిలో. ఆ హాల న్యూలాడ్జిలో అయిదో నెంబరు గదిలో ఎంతహాయిగా వుండేవాళ్ళం మన వీరభద్రం నేనూను. మనవాడి యడ్రస్సు యివ్వక యెవరిదో యిస్తారేమిటి అని అన్నాను.

## అయ్యగారి విశ్వేశ్వరరావు

ఆయన ఫక్కున నవ్వి - నావైపు ఎగాదిగా చూసి - 'కాలం మారినా - నువ్వుమారినట్లు లేదే' అని మళ్ళీ నవ్వుతున్నాడు. నాకేమీ బోధపడలేదు. నా తికమకలు తిలకించి ఆయన అప్పుడు చెప్పాడు-'వి. యస్. నాథ్ అంటే వడ్డాది శరత్ నాథ్ - ఆ పేరు మన వీరభద్రానిదే. పేరు చివర హల్లు వుంటే ఎంతో జయప్రదమని పంజాబీ న్యూమరాలజిస్టు బోధిస్తే - వీరభద్ర నామధేయానికి యిలాంటి విప్లవం వచ్చింది నాయనా' అన్నాడాయన. నాకు మతిపోయింది. ఆ అచ్చులు హల్లులు తెలుగు వ్యాకరణ పదాలు పరీక్షలయ్యాక యిన్నేళ్ళకి యిప్పుడే వినడం—" అన్నాను మా రామంతో.

మారామం- "ఇది బాగానేవుంది కాని!" అని పొడి ముక్క ఒకటి వదిలి ఆరంభించాడు ఆయన వుపన్యాసం. "కట్టా కాశీపతి మావూరివాడు. మొన్న బొంబాయి నుంచి వుత్తరం వ్రాశాడు. యస్. బి. హెచ్. బాండు అని. నాకేమీ బోధపడలేదు. ఈ బాండు యెవరా? అని. వాడికీ - నాకూ అభిమిత్రుడయిన యింకో పెద్దమనిషి దగ్గరకుపోయి- 'యీ ఉత్తరం ధోరణి చూస్తే కట్టా కాశీపతిదిలాగే వుంది. కాని యీ యస్. బి. హెచ్. బాండు పేరు వాడిది కాదే- యేమిటి మహానుభావా యీ యింద్రజాలం' అన్నాను. ఆయన ఫక్కున నవ్వుతున్నాడు. నేను తెల్లబోతున్నాను. 'ఉద్యోగంకోసం పేరును మార్చాడండీ' అన్నాడాయన. 'పేరు మార్చినా - దొరల పేరు పెట్టుకున్నాడేమిటి,' అని మళ్లీ అన్నాను. "అబ్బే ఆపేరు దొరలదీకాదు. యేమీకాదు. యిలా చూడండి! అన్నాడు. 'మనవాడి పేరు కట్టా కాశీపతి అవునా? నిదానంగా వినండి. 'కట్టా' అనే తెలుగుపదానికీ- కాశీ అనే తెలుగుపదానికీ- పతిఅనే తెలుగుపదానికి ఇంగ్లీషు మాటలు ముందర పెట్టుకున్నాడు. ఏమయిందంటారు! కట్టఅంటే స్టిక్కు, కాశీఅంటే బనారస్. పతిఅంటే హస్బెండు. ఇప్పుడు పదాల్ని మొత్తంచెయ్యండి తెలుగువరస-ఇంగ్లీషు వరసాను. కట్టా కాశీపతిఅనే పేరు స్టిక్ బెనారస్ హస్బెండ్అయి వూరుకుంది. ఈ ఇంగ్లీషు పేరును యింకా సూక్ష్మీకరణ చేశాడు. స్టిక్కులో మొదటిఅక్షరం యస్ నే తీసుకున్నాడు. బనారసులోని "బి" నితీసుకున్నాడు. అక్కడికి యస్. బి. వచ్చాయి. హస్బెండును రెండుభాగాలుగా కత్తిరించాడు. హస్ బెండు. అని హస్ లో హెచ్ని తీశాడు. బాండుని అలాగే వుంచాడు. ఇప్పుడు మనవాడి పేరు యస్. బి. హెచ్. బాండు ఎలాగ వుత్పత్తిఅయిందో మీకు బాగా బోధపడిందికదూ. పేరు మార్చిన తరువాత నే-మనవాడు నిచ్చెన మెట్లు యెక్కినట్టు ఎన్నో ప్రమోషను. మనవాళ్ళు పేరుతో వర్ణవిభేదాలు ఉంచేశారన్నాడాయన. ఈ వర్ణవిభేదాలని తుత్తించడానికి బహుశ కైవారికమేగాని ఈ నామకరణంతో బొంబాయిలో ఎంత వున్నతపదవి సాధించాడో చూడండి మనవాడు-చాలా ఘట్టివాడు!' అని ఆయన ముగించేసరికి-'మిత్రా! ఎంత పొలిటీషియన్వురా! నువ్వు!' అని మా కాశీపతి మేధాసంపత్తిని మెచ్చుకున్నాను" అని తన అనుభవాన్ని మారామం ఇంతగా వర్ణించాడు.

నారసింహ లేహ్యము

...ంగారుతో చేరినది. మేహము, ...క్షీణ, విస్ఫోటకములను సమూలము హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు వెల రు. 1-4-0. పోస్టేజిరు. 1-1-0

వి. వ. ఎ. అందికొండ ఆయుర్వేద వైద్యశాల, కిరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

ఇంతలో ఎవడో వెంకటసుబ్బయ్య తర్కొచ్చి మా రామంని పిలుచుకు పోయాడు. నేను అలాగే నిలబడివున్నా. "ఈ పేర్లలో ఎంత మజా పెట్టాడో ఈ దేవుడని" అప్పుడనుకున్నాను. 'ఈ డాక్టరుగారికి లెంపకాయ డాక్టరు-పేరు ఎలా సంక్రమించిందా?' అని. దాని మొహం చూస్తేనే తెలుస్తుంది అది బారసాలనాటి పేరు కాదని-ఎంచేతనంటే పుటినప్పుడే ఆయన లెంపకాయ తిన్నాడా? డాక్టరయ్యాడా? ఇది అసంభవం. మరి ఎలావచ్చింది యీ లెంపకాయ డాకరనేపేరు. అసలు అది పేరా-బిరుదా, పేరుకు బిరుదు వుంటుంది-లోకులాగ. ఒకప్పుడు పేరును బిరుదు మింగేసి-ఆ పేరువున్న కీర్తి బిరుదుతోనే ప్రకాశిస్తుంది. అలాంటి పరిస్థితి మన డాక్టరుగారికి వుంటే-ఇందులో పేరేది-బిరుదేది తేల్చుకోవాలి. లెంపకాయడాకరులో లెంపకాయ బిరుదు అయితీరాలి. డాక్టరు అది సామాన్యమైన పేరు. వంటబ్రాహ్మడు అంటే వంటవాడే బ్రాహ్మడు. అలాగే లెంపకాయ డాక్టరు అంటే లెంపకాయల ఇచ్చేలేక పుచ్చుకునే డాక్టరు కావచ్చు. ఒక రోగగురుబోతు పేషెంటు సాచి ఒక లెంపకాయకొట్టితే-ఇంక జీవితంలో ఆ లెంపకాయ మానని మచ్చ. అంతేకాదు ఆ డాక్టరుని లెంపకాయ తిన్న డాక్టరు అని అంటారు. టూకీగా లెంపకాయ డాకరు అనికూడా అనవచ్చు. అలాంటిది యేదో జరిగివుండాలి. లేకపోతే లెంపకాయ డాక్టరు అనేపేరుకి-పిలుపుకి స్థానం లేదంటాను. ఇక్కడే చిన్న చిటిగేపను వచ్చిపడింది. చెప్పేను-ప్రజలు చెడ్డగానే చూస్తారు. మంచిని చెడగా చెప్పరు. అంతటి మంచివాడు లేడంటారుగదా యీ లెంపకాయబిరుదు మంచిగానే వచ్చివుండాలి. ఇదే లాజిక్కు ఇందులో. పేషెంట్లచేత లెంపకాయలుతినే డాక్టరుని తేలికగా పెద్దమ్మ అనేస్తారు. అలాంటి సందర్భం యీ డాక్టరుకి రాలేదు. అదృష్టవంతుడు. ఇంక రెండో ముఖ్యవిషయం—మంచిగా వచ్చే లెంపకాయబిరుదు ఎలాగవస్తుంది? లెంపకాయనుకూడా మందులాగే కొన్ని రోగాలలో యీయన వాడుతున్నాడేమో. ఎందుకువాడకూడదు. వైద్యశాస్త్రం, ఆధునిక రసాయనశాస్త్రం అడుగడుక్కీ అభివృద్ధి పొందటంలేదా! పాతరోగాలకి పాత మందులు పోయాయి. కొత్తమందులు లక్షల కొద్దీ దిగుమతి అవుతున్నాయి. పాతరోగాలు ప్లస్ కొత్తమందులు బ్రహ్మాండమైన కొత్త రోగాలు. ఈ కొత్తరోగాలు పాతడాకర్లకీ-కొత్త డాక్టర్లకీకూడా కొత్తగానే వుంటున్నాయి. అప్పుడప్పుడు ఇందులో రోగులకీ రోగాలకీ-డాక్టర్లకీ మధ్య అనేకరకమైన వైద్యవిధానాలు. తెలుగువైద్యం-ఇంగ్లీషు వైద్యం-హోమియోపతి వైద్యం-యూనాని వైద్యం యిలాగే లెంపకాయవైద్యం యీయన సృష్టించాడేమో మరి! అని అలా ఆలోచిస్తుండగానే మా రామం హఠాత్తుగా వచ్చాడు. "ఏమిటి అలా చాలాదీర్ఘంగా ఆలోచిస్తున్నావు-" అన్నాడు.




నిరీక్ష

చిత్రం : వీరిశెట్టి అచ్యుతరావు, పుల్లేటికుర్రు.

"ఆఁ ఏమీ లేదు. మన లెంపకాయ డాక్టరు సంగతి" అన్నాను.

"దానికోసం యింతగా బుర్రని వేడెక్కించాలా. ఆయనకా పేరెలావచ్చిందో చెబుతున్నానిదిగో" అంటూ మా రామం యిలా చెప్పడం మొదలెట్టాడు.

"ఇక్కడికి ఏడు మైళ్ళ దూరంలో హేమాపురం వుంది. హేమాపురంలో చాలా ధనవంతులున్నారు. ఆ ఊళ్ళో ఎవరికీ జీవనోపాధికి కొఱతలేదు. అందరిలోనూ మోతుబరి మంగయ్య. పాపం మంగయ్యకి పిల్లా జెల్లా లేరు. పెళ్ళాం బాపనమ్మ. పండిపోయిన ముసలి దంపతులు. ఎన్ని లోగిళ్లు వుంటేనేం-ఎంత ఆస్తి వుంటేనేం-ఎంత పాడివుంటేనేం-ఎంతపంట వుంటేనేం మంగయ్యకీ బాపనమ్మకీమాత్రం రవ్వంతా సుఖం, శాంతీ లేదు. పిల్లలులేరనే బెంగ మంగయ్యకన్న బాపనమ్మకి ఎక్కువ. కాని పెళ్ళాం ఇలా బెంగపెట్టుకొందని మంగయ్య కనిపెట్టాడు. మంచికుర్రాణ్ణి దత్తత చేసుకొని బావమరిది కూతురినిచ్చి పెళ్ళిచేస్తే బావుంటుందనుకొన్నాడు. బాపనమ్మకి కూడా సంతోషంగా వుంది. మంగయ్య

# ★ లెంపకాయ డాక్టరు ★

చరచరా తన పెద్దవాళ్ళతో మాట్లాడి అనువైన కుర్రాణ్ణి చూసి తీసుకువచ్చాడు—అన్నీ మాట్లాడుకుని. వెంటనే బావమరిదితో పెళ్ళి సంబంధం ఖాయం చేసుకొనివచ్చాడు. అన్ని పనులూ ఇంత చరచరా చేసుకువస్తూన్న మొసలిమింగుణ్ణి బాపనమ్మ ఓరచూపులతో చూసి మురిసిపోయింది"—

అని రామం చెబుతూంటే నాకు విసుగెత్తింది. లెంపకాయ డాక్టరుకీ మంగయ్య-బాపనమ్మల పెళ్లి సందడికీ లింకు కుదరటం లేదు. "జ్ఞాపకం చేసుకో పాతకథని" అన్నాను.

"తొందరపడకయ్యా—కొసవరకూ విని-వ్యాఖ్యానించు" అని మళ్ళీ ఇలా చెప్పడం మొదలెట్టాడు మా రామం.

"పెళ్ళిపందిళ్ళు వేస్తున్నారు పాలేర్లు. వెల్లలు వేయిస్తున్నారు. రంగులు పూస్తున్నారు గడపలకి. తోరణాలు కడుతున్నారు. బాజాభజంత్రీలకి - పల్లకీవాళ్ళకీ బజానా లిచ్చారు. ఇంక వారంరోజులువుంది పెళ్ళి. బాపనమ్మ ఇన్నాళ్ళకి యీ శుభకార్యం చేస్తోందని చుట్టాలూ - పక్కాలూ రోజూ బళ్ళమీద వస్తున్నారు.

ఇల్లంతా కిటకిటలాడుతూంది. మంగయ్య పెళ్ళి పురమాయింపులు చేస్తున్నాడు. బాపనమ్మ బంధుమర్యాదలు చూస్తూంది. పెళ్ళికి అన్నీ సిద్ధంగా వున్నాయి. ఇంక తెల్లారితే పెళ్ళి. ఆ వేళ మధ్యాహ్నం వొంటిగంటకి బాపనమ్మ పాలేరును పిలిచింది. పాలేరు వెంకన్న మంచివాడే మరి. ఆ వేళ వాడి రోజు బాగాలేదు. ఏంచేశాడో మరి-బాపనమ్మ మండిపోతూంది వాడిమీద. వాడు పూరుకోవచ్చునా వాడూ తక్కువకాదు. మాటకి మాట సమాధానం చెబుతున్నాడు. ఆఁ అని ఆగ్రహంగా పళ్ళు పటపట కొరుకుతూంది బాపనమ్మ ఆ పాలేరుమీద. ఒక్కసారి అని వూరుకుందా, నోరు యింత పొగడీసి పాలేగాని దులిపేసింది. ఏడుస్తూ వెంకన్న వెళ్ళిపోయాడు. వెంకన్న వెళ్లినా బాపనమ్మ కోపం తగ్గలేదు, 'వూరుకుందూ' అని మంగయ్య పెళ్ళాంతో అన్నాడు. 'అఁ నువ్విచ్చే చనువిదే యీ పాలేర్లకి—యీ వెంకన్న యేంచేశాడో చూడు' అంటూ బాపనమ్మ నోరు యింత చేసుకుని వెంకన్నని యింకా తిడుతూంది. అలా తిట్టుతూండగానే బాపనమ్మకి పెద్ద ఆవలింత వచ్చింది. ఆవలింతవచ్చి వూరుకుందా-పైదవడ పైనే వుంది-కిందదవడ కిందనేవుంది. ఆవలింత అలాగేవుంది. పైదవడ కొయ్యలావుంది. క్రిందకు రాదు. అలాగే బాపనమ్మ నోరు తెరుచుకునివుంది. రెండు దవడలూ ఎంత నొక్కినా కలుసుకోవటంలేదు. ఇదేం ఖర్మం-నిండింట్లో యీ బాపనమ్మకి యిదేం అవస్థ అని అందరుచుట్టాలూ తెల్లబోతున్నారు. ఎందరో ఎన్నో చిట్కాలు చూపించారు. ఏచిట్కాకీ బాపనమ్మ నోరు లొంగటంలేదు. మాట్లాడలేదు-తినలేదు-గుటక వేయలేదు. ఎంతలో ఎంత! మంగయ్యకి కాళ్ళాడటంలేదు. చూస్తుండగా సాయంత్రం నాలుగుగంటలయింది. తెల్లారితేనే పెళ్లి. చుట్టాలంతా వచ్చి బాపనమ్మని ఓమంచంమీద పడుకోపెట్టారు. ఊళ్ళోవాళ్ళు అందరూ వచ్చి బాపనమ్మనీ మంగయ్యనీ చూసి పోతున్నారు. ఎవరేం చెప్పగలరు? అన్ని పెళ్లి ముహూర్తాలు నిరాటంకంగా సాగాయి కదా.

'ఆ వెంకన్నతో ఎందుకు అంత వాదించటం. వాడేమీ చేయనిదే-ఎందుకలా తూలనాడడం. వాడి వుసురే బాపనమ్మకి తగిలింది. అంత విస్సాటమూ ఎంత కలిగిన యిల్లాలైనా. నేనో మాట చెబుతాను వినండి మన పాలేర్లు సంతోషిస్తేనే మనకు జయం. ఈ నిండుకొంపలో వాళ్ళను దులిపి తూలనాడితే వాడి కన్నీళ్ళు ఎంత పని చేశాయో చూడండి!' అన్నాడు ఒక బంధువు.

'లక్షు చెప్పండి యీ మంగయ్యకి యీ దత్తత ఎందుకు చెప్పండి. సాక్షాత్తు నేను అన్నగారి కొడుకుని. ఈయనకు ఏం లోపం రానిస్తాను! మా నాన్న వొకటి యీయన వొకటేనా? ఆ భేదం ఆయనకి వుందేమో కాని నాకూ లేదు - నా పెళ్లానికి లేదు. ఏ మాటకి ఆ మాట చెప్పాలి మా మంగయ్య బాబుకీ లేదండీ ఈ ఆస్తిని ఎలాగయినా పుట్టింటివాళ్లకి ముట్టచెప్పాలనే దుర్బుద్ధి మా మంగమ్మ పిన్నికి పుట్టింది. పుట్టిందో అనుభవిస్తోంది. ఏమండోయ్. యీ కలికాలంలో చేసిన తప్పులకి ఫలితాలు వెంటనే లెంపకాయల లాగ తక్షణమే కలుగుతాయని బ్రహ్మంగారి పాటలలో లేవుటండీ' అన్నాడు మరో బంధువు.

బాపనమ్మ అలాగే వుంది. మంగయ్య కాలు కాలిన పిల్లిలాగ మనశ్శాంతి లేకుండా తిరుగుతున్నాడు. 'ఇప్పటికే ఆరు గంటలయింది. ఈ ఊళ్లో ఎవళ్లూ యేమీ చేయలేరు. ఇదేదో వాతరోగం. అంకిళ్ళు నొక్కి పారేసింది. అశ్రద్ధ చేస్తే యే పక్షవాతమో లేక మరే ప్రమాదమో రావచ్చు. ముందే జాగ్రత్త పడాలి' అని మంగయ్యను హెచ్చరించారు. 'ఈ పెళ్ళి నీడ ముందే యింతటి తేజస్సు చూపించిందే ముందెలా వుంటుందో' అని కొందరు గొణుక్కుంటున్నారు. 'ఇంకేం పెళ్ళి' బాపనమ్మకి యిలావుంటే—అయేదాకా నమ్మకంలేదని కొందరు చుట్టాలు పెట్టెలు సర్దుకున్నారు. పిల్లలు యేడుస్తున్నారు భోజనాలకి. వంటలు లేవు. ఇంట్లో అంతా గందరగోళం.

'ఏం చేశావ్ మంగయ్యబావా—బాపనమ్మకంప బాగాలేదో' అన్నాడు వియ్యంకుడు. ఇలా అడుగుతూండగానే జట్కా ఆగింది. పెళ్ళి పందిరిముందు. జట్కాలోంచి దిగారు ఇద్దరు మనుష్యులు. పరాసరి మంగయ్య దగ్గరకు వచ్చారు. మంగయ్య మావా యీయన మన పట్టణంలో పెద్దడాక్టరు. నీతో చెప్పమన్నాడు మన ప్రకాశం బావ. నిజానికి యింగ్లీషు వైద్యంలో యీయనదే పెద్దచేయి' అని యింకా ఏవో ఆ మొదటి ఆసామీ చెబుతూంటే మంగయ్య ఆ రెండో ఆసామీ రెండు చేతులుపట్టుకొని—'రేపే ముహూర్తం - దత్తతా-పెళ్ళీ ఇంటిల్లపాదీ ఆతురతగా వున్నారు. మీ ఋణం తీర్చుకోలేను. మాట - మర్యాదా నిలబెట్టండి. అదిగో నా భార్య బాపనమ్మ. మాట్లాడుతూండగానే - అలా ఆ దవడా-యిలా యీ దవడా విడిపడిపోయాయి. ఎంతచేసినా రెండూ కలుసుకోవటం లేదు. వాతరోగం అంటారు నాటువైద్యులు. మీ పేరు చెప్పుకుంటాను. నా పెళ్లాం ప్రాణం-మానం - మీ చేతిలో వున్నాయి. యీ పెళ్ళి మీరు చేయించినట్టుంటుంది' అని మంగయ్య ఆందోళనగా అంటూంటే కళ్లనిండావున్న నీళ్లు బొటబొట్లుగా భూమిమీదపడుతున్నాయి. కథంతా విన్నాడు ఆ డాక్టరు.

పరాసరి బాపనమ్మదగ్గరకు వెళ్లాడు డాక్టరు. నివారించలేక ఓడిపోయిన చిట్కా వైద్యులు మంగలి మాలీను—షేకు ఆలీ—పూజారి కోనయ్యా కూడా ఆ డాక్టరు గారిని అనుగమించారు ఆగదిలోకి. తొంగి తొంగి చూస్తున్నారు చుట్టాలు. వంగి వంగి చూస్తున్నారు నాటువైద్యులు, ఆశతో నిలబడ్డాడు మంగయ్య.

డాక్టరు బాపనమ్మని చూశాడు. లేవమన్నాడు. లెమ్మంటే నోరు చూపించింది బాపనమ్మ.

నే చెప్పలేదటయ్యా-ఇది వాతరోగం,

(63- పేజీ చూడండి)

★డిస్మెంసాల్
కుసుమ, బహిష్టునొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

# ★ లెంపకాయ డాక్టరు ★

(31 -వ పేజీ తరువాయి)

...ంత తేలికగా లేవనిస్తుందా, అన్నాడు మంగలి మారీసు. 'ఔందాన' అన్నారు షేకు అలీ, పూజారి కొవయ్య కలిసి.

'కారు తెలుసుకునే - లేవమ్మ - భరవా లేదు' అన్నాడు డాక్టరు తానే స్వయంగా బాపనమ్మకి ఆసరాగావుండి - కూర్చో పెట్టాడు.

'ఈ సమయంలో ఏ నాటి రాత్రి సమీపడితే మంచి' దన్నాడు పూజారి కొవయ్య 'అది కాదు కాని మంచి కటోరకం-యింజక్షన్ యివ్వాలి కాని-యీ సర్కసు యెందుకంట' అన్నాడు షేకు అలీ! 'అదయినా మంచిదే-యిదయినా మంచిదే' అన్నాడు మారీసు.

'నాకేసి చూడవమ్మ' అన్నాడు డాక్టరు బాపనమ్మతో. బాపనమ్మ భయంతో డాక్టరు వైపు చూస్తోంది.

'ఏమిటంట-యీ డాక్టరు బాదర్తం' అన్నాడు పూజారి కొవయ్య, తెలపులా-రబ్బరు గొట్టాలు తీసురాలేడేం! యీ డాక్టరు ఇంగ్లీషు డాక్టరు కాదేమిటి అనుకుంటున్నారు అలీ-మారీసులు.

అంతలోనే ఆ డాక్టరు గురిమాసి రాము బాణం వదిలినట్లు సాచి లెంపకాయ కొట్టాడు ఆ బాపనమ్మ దవడ కందేటట్టు.

'అరిఁ నీ జిమ్మడ- ముందూ మాటా లేక, లెంపకాయ కొట్టేవేంట్రా - వచ్చినోడా-' అంటూ మంగమ్మ దవడలు రెండూ కలిపి డాక్టరువైపు చుర చుర చూసింది.

'తప్పు - తప్పు - దండం పెట్టు - ఆయన దేవుడు. కాళ్లకి మొక్కుకో', అన్నాడు మంగయ్య.

పూజారి కొవయ్య తెల బోయాడు. మంగలి మారీసుకి మతిపోయింది. అలీసాయిబుకి యీ వైద్యంలో వుండే అంతు అప్పటికీ—ఇప్పటికీ అర్థం కాలేదు.

'లెంపకాయవైద్యం బాగా పని చేసిందే బాపనమ్మమీద' అని చుట్టాలంతా సంబరపడ్డారు. 'ఎంత కంగారుచేశావు వదినా' అంటూ వియ్యపరాలు వేళాకోళం చేసింది.

'ముహూర్తబలం గొప్పది. రేపటి ముహూర్తం బాగానే సాగుతుంది. డాక్టరు గారూ యిక్కడే వుండండి,' అన్నారు అక్కడి పెద్దలు. 'తొందరపడు అన్నా యండీ' అని డాక్టరుగా రంటూండే బాపనమ్మ వెండిపళ్లెంతో వచ్చింది. 'మాసండి డాక్టరుగారూ. గూబవాచి-దవడ కందిందీ- ఏం చేతులుబాబూ మీవి—లెంపకాయ కొట్టినందుకు యీ బహుమానం తీసుకోండి' అని ఆ వెండిపళ్లెం ఆ డాక్టరుచేతిలో వుంచి బాపనమ్మ నమస్కరించింది.

'లెంకాయ కొడితేనేం—చేతి చలవ కానావుంది యీయనికి' అనుకున్నారు అందరూ.

'లెంపకాయ ఖరీదు మాటపదపోయి రూపాయలన్న మాట' అని వొకడంటూడగా 'దానికి పెద్దాపురం సిలుకు పంచీ కండువా కలపవోయ్' అని యింకొకడు అంటూండగానే డాక్టరు జట్కా యెక్కాడు. 'ఛల్' అన్నాడు బండివాడు. అడుగుయినపరింగులు గణగణ ధ్వని చేశాయి. ముసి ముసి నవ్వులతో డాక్టరు 'శస్తాను'శెలవు అన్నాడు. బాపనమ్మ ఆ డాక్టరు కొట్టిన లెంపకాయని దవడమీద తడుముకుంటూంది. 'శితాంశుకిరవ మకరధ్వజం, వాత విధ్వంసి ఇన్నాళ్ళు మంచి నూరుతూ వండుతూ ఘస్తున్నాం కాని ఇంత చెయ్యి వాసి మనకి దక్కలేదే—లెంపకాయతో నూటపదహారూ—పట్టు పంచీ కండువా—వెండిపళ్ళెం కొట్టేశాడే యీ లెంపకాయ డాక్టరు' అని మన నాటు డాక్టరు ముఖం ముడతలు వేసుకున్నారు.

'టా-టా-లెంపకాయి డాక్టరు గారూ' అన్నాడు అప్పుడే ఓ కుర్రాడు. తిరిగి 'టా టా' చెప్పాడు డాక్టరు. బండి కదిలి వెళ్లింది. మర్నాడు పెళ్లి కూడా అయిపోయింది. కాని లెంపకాయ డాక్టరనే బిరుదు ఆయనకి దక్కింది. పేరు పెరిగింది. వూరంతా వ్యాపించింది. ఇంకేం కావాలంటావ్' అన్నాడు మారాముం.

'అంతేలే యింకేం కావాలి ఇంత అదృష్ట యీయనికి ఆనాటి లెంపకాయ తెచ్చిపెట్టింది—అదంతా అబాపనమ్మ చలవ' అన్నాను నేను. 'కాలం కలిసివస్తే లెంపకాయ మందుకింద మారిపోతుంది కదా' అనుకుంటూ యింటికి వచ్చేశాను మారాముంతో. ★

# ★ రాజధాని కబుర్లు ★

(5 వ పేజీ తరువాయి)

స్థాయిలో, తెలుగుసినీమాతీరులో, ఏమున్నలసిన అవసరం లేదేమో!

* * *

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంవారు ఇకముందైనా వినదగిన, కథ అర్థంచేసుకోదగిన నాటకాలనే జాతీయ కార్యక్రమ ప్రసారాలుగా స్వీకరిస్తారని, వినిపోయి సుఖంగావున్న వ్యక్తులను, వినిపోయి సుఖంగా ఉండనిస్తారని ఈ 'ప్రవీణుడు' ఆశిస్తున్నాడు.

మరో విషయం! ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంవారు కొన్ని కొన్ని ప్రధాన నాటకాలను ముందు కొందరు విమర్శకులకు వినిపించేపద్ధతి ప్రారంభించారు. విమర్శకుల అభిప్రాయాలను విన్నించి, ప్రసారకాలంలో సవరింపులు చేసుకుంటూన్నట్టు 'జోగిదాసు' ప్రచారం తెలుపుతూంది. దీనికికూడా హైదరాబాదు కేంద్ర నిర్వాహకులను అభినందిస్తున్నాము.

## 'నాటక' ప్రదర్శన

ఉత్తమస్థాయి నయోక్తలున్నా, ఉత్తమ నటీనటవర్గం ఉన్నా కథ మంచిదికాకపోయినప్పుడు కలిగే నష్టాలను 'జోగిదాసు' నిరూపించింది. ఉత్తమ నాటకం ఉండి, నటీనటులు ఉత్తములైయ్యుండికూడా ప్రదర్శన విఫలంకావచ్చునని 'నాటకం' నిరూపించింది.

శ్రీ డి. వరదరాజు రచించిన 'నాటకం' ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం అన్వర్యాన గతివారం సికిందరాబాదులో ప్రదర్శింపబడింది. శ్రీయుతులు రామన్న పంతులు (కామరాజు); రామచంద్ర కాశ్యప (రఘుపతి) పి. పూర్ణానందం (రామానుజం); మాచివేని (స్టేజి మేనేజర్); డా. పి. వి. ఆచార్ (బట్లర్); లక్ష్మీపతిరావు (నాయకపాత్ర); శ్రీమతి ఉషాబాల (నాయిక) ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నటీనటులందరు చక్కగా నటించారు; ముఖ్యంగా శ్రీయుతులు రామన్నపంతులు, కాశ్యప. కాని నటీనటవర్గంమధ్య ఎందువల్లనో సమన్వయం కుదరలేదు. వస్త్రాలు మెరిసాయి కాని అది ఆకర్షమనిపించలేదు. ★